అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్ (బాపట్ల జిల్లా)

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల వివరాల మేరకు..కొత్తపాలెం గ్రామానికి చెందిన బాచిన శ్రీనివాసరావు (48) 15 ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసేవారు. గత నాలుగు సంవత్సరాలుగా వ్యవసాయం కలిసి రాకపోవడంతో అప్పుల భారం అధికమైంది. పంట సాగు కోసం, కుటుంబ పోషణ కోసం చేసిన రూ.40 లక్షల అప్పుకు వడ్డీ భారం అధికమైంది. పంట దక్కక, రుణదాతల ఒత్తిడి తాళలేక తీవ్ర మనోవేదనకు గురయ్యేవారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి కొత్తపాలెం నుంచి పావులూరుకు చేరుకుని కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహేష్ మృతిపై మెజిస్టీరియల్ విచారణ

ప్రజాశక్తి - బూర్జ (శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా బూర్జ పోలీసు స్టేషన్‌లో నిందితుడు మహేష్ అనుమానాస్పద మృతిపై మెజిస్టీరియల్ విచారణ ప్రారంభమైంది. శ్రీకాకుళం ఆర్‌డిఒ బొడ్డేపల్లి శాంతి బుధవారం పాలకొండ ఏరియా ఆస్పత్రిలో మహేష్ మృతదేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ ఘటనపై ప్రత్యేకాధికారిగా నియమితులైన ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్‌పి కె.బాలరాజు కూడా విచారణ చేపట్టారు. విశాఖ రేంజ్ డిఐజి హరికృష్ణ బూర్జ పోలీసుస్టేషన్‌కు చేరుకొని ఘటనపై ఆరా తీశారు. అనంతరం ప్రత్యేకాధికారి కె.బాలరాజు మీడియాతో మాట్లాడుతూ.. మహేష్ భార్య శ్రీదేవి ఆత్మహత్య కేసులో మహేష్, ఆయన తల్లి చిన్నమ్మడును విచారణ నిమిత్తం మంగళవారం బూర్జ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించినట్లు తెలిపారు. విచారణ అనంతరం టాయిలెట్‌కు వెళ్తాననిఆయన తన తల్లికి చెప్పి అక్కడ ఉరి వేసుకున్నట్లు వివరించారు. కొన ఊపిరితో ఉన్న మహేష్‌ను పోలీసులు పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని, మరిన్ని వివరాలను తర్వాత వెల్లడిస్తామని తెలిపారు. ఆయన వెంట ట్రాఫిక్ డిఎస్‌పి డి.హెచ్.ఎస్.ప్రసాదరావు ఉన్నారు. పాలకొండ ఏరియా ఆస్పత్రి వద్దకు మీడియాను అనుమతించలేదు. దళిత సంఘాల ఆందోళనలకు అవకాశం ఉంటుందని భావించి రోప్ పార్టీలు మోహరించాయి. పోస్టుమార్టం అనంతరం మహేష్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అమరావతినే కొనసాగించాలి

రాజధాని వివాదానికి స్వస్తి పలకాల్సిందే

రైతుల పాదయాత్రకు మద్దతుగా సిపిఎం దీక్షలో వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- గుంటూరు

రాజధాని వివాదానికి తక్షణమే స్వస్తి పలికి, అమరావతిని రాజధానిగా కొనసాగించాలని, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అమరావతి నుంచి అరసవల్లి వరకూ ఈ నెల 12న అమరావతి రైతులు నిర్వహించనున్న పాదయాత్రకు మద్దతుగా గుంటూరులో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం దీక్ష జరిగింది. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షల్లో వి.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు, అమరావతి జెఎసి నాయకులు భాష్యం నరసయ్య, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని పాదయాత్రకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరావతినే రాజధానిగా కొనసాగించాలని సుమారు వెయ్యి రోజులుగా ప్రజల ఆందోళనలు కొనసాగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుండడం తగదన్నారు. కోర్టు జోక్యం చేసుకున్న తర్వాత మూడు రాజధానుల నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, మళ్లీ ఇప్పుడు మూడు రాజధానుల బిల్లు తెస్తామని, ఎన్నికల ముందే బిల్లు పెడతామని చెప్తుండడం ప్రజల మనోభావాలతో చెలగాటమాడడమేనని తెలిపారు. ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్ర అభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. అమరావతిపై కేంద్ర ప్రభుత్వం నాటకాలాడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించట్లేదని, నిధులు ఇవ్వకుండా, కేంద్ర హోం శాఖ జోక్యం చేసుకోకుండా, విభజన హామీలు అమలు చేయకుండా ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికైనా వివాదానికి ప్రభుత్వాలు స్వస్తి చెప్పకపోతే ఆందోళనలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు.

మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ అమరావతే రాజధానిగా ఉండాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇప్పటికే స్పష్టంగా ప్రకటించారని, రాబోయే కాలంలో మూడు రాజధానుల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని చూస్తే వ్యతిరేకిస్తామని అన్నారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్రం రూ.47 వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకూ రూ.వెయ్యి కోట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. నిధులు ఇవ్వకుండా కేంద్రం ప్రభుత్వం, మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నాటకాలు ఆడుతుండడం సరికాదన్నారు ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజధానిగా అమరావతి ఉండాలని, అదే సందర్భంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమగ్రంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని తాము కోరుతున్నామని తెలిపారు. దీక్షల్లో మేధావుల ఫోరం నాయకులు తాడికొండ నరసింహారావు, ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు అవధానుల హరి, ముస్లిం సంఘాల ఐక్య వేదిక నాయకులు జియావూర్ రెహమాన్, సిపిఎం రాజధాని నాయకులు ఎం.రవి తదితరులు పాల్గొని పాదయాత్రకు మద్దతు పలికారు.

ఫోర్టిఫైడ్ బియ్యంపై అపోహలు వద్దు

- **రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి**

ప్రజాశక్తి- తిరుపతిటౌన్:

రేషన్‌డిపోల ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న ఫోర్టి ఫైడ్ బియ్యంపై అపోహలు వద్దని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి సూచించారు. ప్రధానంగా రేషన్ పంపిణీలో దేశంలోనే మొదటిగా ఏడు జిల్లాల్లో ఈ బియ్యాన్ని అందజేస్తున్నామని, త్వరలో అన్ని జిల్లాల్లో విస్తరించనుందని తెలిపారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో బుధవారం చిత్తూరు, తిరుపతి జిల్లాల పౌరసరఫరాల శాఖ అనుబంధ శాఖ అధికారులతో జెసి డికె.బాలాజీతో కలసి ఆయన సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం విజయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో పేదలు ఏ ఒక్కరూ ఆకలితో ఉండరాదనే నేపథ్యంలో ఆహార భద్రతా చట్టం- 2013 అమలులోకి వచ్చిందని, దీన్ని పటిష్టంగా అమలు పరచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పేదలకోసం అందించే ఆహార ధాన్యాలు ఉచితంగా వస్తున్నాయనే అపోహ వద్దని పేదలకు రాజ్యాంగం కల్పించిన హక్కుగా గుర్తించాలన్నారు. పర్యటించిన 12 జిల్లాలలో అందిన వినతుల మేరకు రేషన్ పంపిణీ, అంగన్వాడీలకు, పాఠశాలలకు బియ్యం పంపిణీ సక్రమంగా జరగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫోర్టి ఫైడ్ బియ్యం ఐరన్, ఫోలిక్ యాసిడ్, బి 12 విటమిన్ కలిగి ఉంటాయన్నారు. ప్రతి 50 కేజీలకు 500 గ్రాములు ఫోర్టి ఫైడ్‌రైస్ కలిపి ఇస్తున్నారని అవగాహన లేకుండా నానబెట్టి నప్పుడు బియ్యం తేలుతున్నాయని, రబ్బర్ రైస్ అని ఆపోహలతో వాటిని తీసివేసి ఆహారం తయారుచేసి అంగన్వాడీ, పాఠశాలలలో భోజనంగా అందిస్తున్నారని తెలిపారు. జెసి డికె.బాలాజీ మాట్లాడుతూ కమిషన్ పర్యటనలో గుర్తించిన లోపాలను డీలర్లు సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో చిత్తూరు, తిరుపతి జిల్లాల పౌర సరఫరాల, ఐసిడిఎస్, వైద్యశాఖ, విద్యాశాఖల అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న విజయ ప్రతాప్‌రెడ్డి

కూల్చడంలోనే జగన్‌కు తృప్తి

- **టిడిపి అధినేత చంద్రబాబు**

ప్రజశక్తి-అమరావతి బ్యూరో

కూల్చడంలో ఉన్న తృప్తి సిఎం జగన్‌కు వేరే ఎందులోనూ లేదనిటిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో అన్న క్యాంటీన్ కూల్చివేతపై ఆయన బుధవారం ట్విట్టర్‌లో స్పందించారు. నిర్మించడం ఎంత కష్టమో, కూల్చడంతో ఎంత నష్టమో తెలుసుకునే సమయం కూడా సిఎంకు లేదని విమర్శించారు. ప్రభుత్వ ఆలోచనలు ఇలా కూడా ఉంటాయా అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారని, ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు.

కేంద్రంపై ఒత్తిడి పెంచని సిఎం

పోలవరం ప్రాజెక్టు నిధులు, అనుమతులు గురించి కేంద్రంపై ముఖ్యమంత్రి ఒత్తిడి తేవడం లేదని టిడిపి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్ కేసుల నుంచి తప్పించుకునేందుకు కేంద్రానికి దాసోహమవుతున్నారని ఆరోపించారు. పోలవరం కాఫర్ డ్యామ్, డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి వైసిపి ప్రభుత్వమే కారణమన్నారు.

పాట పాడుతున్న గాయని, పక్కన రమణయ్య, పార్వతయ్య, సుజాత

ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు

- **డివైఎఫ్ఐ 15వ రాష్ట్ర మహాసభ సందర్భంగా పాటల పోటీలు**

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

డివైఎఫ్ఐ 15వ రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని కర్నూలులోని లలిత కళా సమితి మినీ హాల్లో బుధవారం పాటల పోటీలు నిర్వహించారు. దేశభక్తి, జానపదం, ప్రకృతి, ఆడపిల్లపై జరుగుతున్న అత్యాచారాలు, మగువ తెగువ, భారతదేశ ప్రేమ, అభిమానాలు తదితర అంశాలపై యువతీ, యువకులు పాటలు పాడారు. సుమారు 30 మంది గాయకులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలకు డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ అధ్యక్షత వహించగా..న్యాయనిర్ణేతలుగా కవి, రచయిత, గాయకులు ఎలమర్తి రమణయ్య, రచయిత డి.పార్వతయ్య వ్యవహరించారు. ప్రారంభ కార్యక్రమంలో లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ.. యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలనే ఉద్దేశంతోనే డివైఎఫ్ఐ ఈ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. రమణయ్య మాట్లాడుతూ.. భావం, నటన, ప్రేమ అనురాగాలను ప్రజలకు పాట ద్వారా ఇవ్వాలని అన్నారు. ఆత్మవిశ్వాసంతో పోటీల్లో పాల్గొనాలని, గెలుపు, ఓటములు బేరీజు వేసుకుంటూ..మంచి గాయకులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాసభ ఆహ్వాన సంఘం కార్యదర్శి జెఎన్. శేషయ్య, హుస్సేన్ బాష, కోశాధికారి రాఘవేంద్ర, ఐద్వా ఉపాధ్యక్షులు పిఎస్.సుజాత, ఆహ్వాన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

12 గంటల పాటు శ్రీవారి ఆలయం మూత

- **అక్టోబరు 25, నవంబర్ 8న సర్వదర్శనం భక్తులకు మాత్రమే అనుమతి**

ప్రజాశక్తి - తిరుమల

అక్టోబరు 25న సూర్యగ్రహణం, నవంబరు 8న చంద్రగ్రహణం కారణంగా ఆయా రోజుల్లో 12 గంటల పాటు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేయనున్నట్లు టిటిడి పేర్కొంది. ఈ సందర్భంగా శ్రీవారి బ్రేక్ దర్శనం, శ్రీవాణి, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఇతర ఆర్జిత సేవలను రద్దు చేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతి ఇవ్వనుంది. అక్టోబరు 25న మంగళవారం సాయంత్రం 5.11 గంటల నుండి 6.27 గంటల వరకు సూర్యగ్రహణం కావున ఆ రోజు ఉదయం 8.11 నుండి రాత్రి 7.30 గంటలకు శ్రీవారి ఆలయ తలుపులు మూసి వేస్తారు. నవంబరు 8న మంగళవారం మధ్యాహ్నం 2.39 గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం కావున ఈ రోజు ఉదయం 8.40 నుండి రాత్రి 7.20 గంటలకు శ్రీవారి ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. ఆ రెండు రోజుల్లో శ్రీవారి బ్రేక్ దర్శనం, శ్రీవాణి, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, వృద్ధులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, రక్షణ సిబ్బంది, ఎన్ఆర్ఐల దర్శనంతోపాటు ఆర్జిత సేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

1వ అంతస్తు, సిఎమ్ఎస్, డిఎమ్ మరియు హెచ్ఓ ఆఫీసు భవనం ప్రక్కన, జిల్లా హాస్పిటల్ కాంపౌండ్, విజయనగరం-535003, ఫోన్ నం.: 8978680775, ఇ మెయిల్: sevizianagaram@gmail.com

షార్ట్ టెండరు నోటీసు నెం.02/ఎపిఎమ్ఎస్ఐడిసి/ఎస్ఇ-ఐజిడిఎమ్/2022-23, తేది: 03.09.2022

శ్రీకాకుళం జిల్లా (ప్రస్తుత విజయనగరం జిల్లాలో) లో రాజం వద్ద ఇప్పటికే ఉన్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణంలో దెబ్బతిన్న కాలమ్‌లను బలోపేతం చేసే పని కోసం ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్లను ఆహ్వానించడమైనది. 2వ పిలుపు- అంచనా: రూ.40,75,409/-. ఇతర వివరాల కోసం దయచేసి www.tender.apeprocurement.gov.in ని సందర్శించండి.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఎపిఎమ్ఎస్ఐడిసి సర్కిల్, విజయనగరం.

DIPRNo:1256PP/CL/ADVT/1/1/2021-22

రాజారామ్మోహన్‌రాయ్ జీవితం నేటి తరానికి మార్గదర్శకం : పుణ్యవతి

ప్రజాశక్తి - ఏలూరు

రాజారామ్మోహన్‌రాయ్ జీవితం నేటి తరానికి మార్గదర్శకమని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి అన్నారు. ఏలూరులోని సర్ సిఆర్ఆర్ ఫార్మసీ కాలేజీలో రాజారామ్మోహన్‌రాయ్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ సభ బుధవారం జరిగింది. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.నరేంద్రబాబు అధ్యక్షతన జరిగిన సభలో పుణ్యవతి ముఖ్య అతిథిగా పాల్గొని రాజారామ్మోహన్‌రాయ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయ్ తన జీవితాన్ని ఫణంగా పెట్టి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. బహుభార్యత్వం, సతీసహగమనం లాంటి దురాచారాలను ఖండించారన్నారు. సతీసహగమన నిషేధ చట్టం రావడంలో ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. ఆడపిల్లలకు 13 ఏళ్లలోపు వివాహాలు చేయాలని, చదువుకోకూడదు అనే సంస్కృతి మారడానికి ఎందరో చేసిన ఉద్యమాల ఫలితంగానే మార్పులొచ్చాయని తెలిపారు. నేటి విద్యార్థినులు సైక్లింగ్, డ్రైవింగ్ వంటివన్నీ నేర్చుకోవాలని, మనుధర్మంలోని కుల, మహిళా వివక్షను పెంచే బోధనలను వ్యతిరేకించాలని ఉద్బోధించారు. రాజారామ్మోహన్‌రాయ్ జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేయాలని అధ్యాపకులకు సూచించారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ దసరా సెలవుల్లో విజ్ఞాన కేంద్రం ఆధ్యాత్మిక పాటలు పాడటంలో శిక్షణ ఇస్తామని, మ్యాథ్స్ టిప్స్‌పై అవగాహన కల్పిస్తామని తెలిపారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దసరా అనంతరం రాజారామ్మోహన్‌రాయ్ జీవిత చరిత్రపై ఉపన్యాస పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మానవత ఏలూరు మండల చైర్‌పర్సన్ అడుసుమిల్లి నిర్మల మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో పరిణామాలు పరిశీలిస్తూ ఎదగాలన్నారు. సభలో కళాశాల కరస్పాండెంట్ కె.రాజారామ్మోహన్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రెబ్స్ బయోకెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

(CIN-L24110AP1991PLC103912)

రిజిస్టర్డ్ ఆఫీస్: కొత్తపల్లి (గ్రామం) కసింకోట మండలం, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 531031

ఫోన్:9121144984, Website: www.krebsbiochem.com, email- com_sec@krebsbiochem.com

నోటీసు

కంపెనీల చట్టం 2013, నిబంధనలు, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఎ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డాఫ్ ఇండియా (సెబి) సమయానుసారం జారీ చేసే సర్క్యులర్ల మేరకు కంపెనీ వ్యాపార కార్యకలాపాలను సమీక్షించి నిర్దేశించేందుకు కంపెనీ 30వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) సెప్టెంబర్ 30, 2022 వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు విశాఖపట్నం జిల్లా అనకాపల్లి కసింకోట మండలం కొత్తపల్లి గ్రామంలో వున్న కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని ఈ నోటీసు ద్వారా తెలియచేయటమైనది.

కంపెనీ 30వ వార్షిక నివేదిక (2021-2022)ను పొందుపర్చిన 30వ ఎజిఎం నోటీసును ఇ-మెయిల్ ఐడిలు కంపెనీ/డిపాజిటరీస్ వద్ద రిజిస్టర్ చేసుకున్న సభ్యులకు సెప్టెంబర్ 6 2022న ఎలక్ట్రానిక్ పద్ధతిలో పంపడమైనది.

కంపెనీల చట్టం2013 సెక్షన్ 108, కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్ 2014లోని సవరించబడిన రూల్ 20, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 లోని 44వ రెగ్యులేషన్ ప్రకారం ఎజిఎం నోటీసులో పేర్కొన్న తీర్మానాలను కంపెనీ ఎజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్, సమావేశంలో ఇ-ఓటింగ్ లేదా బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించటం జరుగుతుంది. సభ్యులకు ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కంపెనీ కెఫిన్ టెక్నాలజీస్ సంస్థ సేవలను వినియోగించుకోవాలని కంపెనీ బోర్డాఫ్ డైరెక్టర్స్ నిర్ణయించింది. కంపెనీ 30వ ఎజిఎం యొక్క వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్ www.krebsbiochem.com లోనూ, కెఫిన్ టెక్నాలజీస్ సంస్థ వెబ్‌సైట్ www.kfintech.comలోనూ, స్టాక్‌ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ, ఎన్ఎస్ఇ) ల వెబ్‌సైట్‌లు https://www.bseindia.com మరియు https://www.nseindia.com. లోనూ అందుబాటులో వుంటుంది.

30వ ఎజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార కార్యకలపాలపై సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ మరియు సమావేశంలో ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటు వేసేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ సౌకర్యాన్ని కంపెనీ కల్పించింది. సభ్యులందరికీ తెలియచేయునది ఏమనగా:

1. భౌతిక రూపంలో షేర్లు కలిగిన సభ్యులకు ఇ-ఓటింగ్ విధానం లేదా తమ ఇ-మెయిల్ చిరునామాలను కంపెనీ వద్ద రిజిస్టర్ చేసుకోని సభ్యులు ఓటు వేసేందుకు సమావేశంలో కల్పించిన ఇ-ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన సూచనలు 30వ ఎజిఎం నోటీసులో పొందుపర్చబడినవి.
2. కటాఫ్ తేదీ సెప్టెంబర్ 23 2022 శుక్రవారం నాటికి డిపాజిటరీస్ నిర్వహించే సభ్యుల రిజిస్టర్, యాజమాన్య లబ్దిదారుల రిజిస్టర్‌లో పేర్లు లేని సభ్యులు సందర్భానుసారంగా రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం లేదా సమావేశంలో ఓటు వేసే హక్కు మాత్రమే కలిగి వుంటారు.
3. రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ సెప్టెంబర్ 27, 2022 మంగళవారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమై సెప్టెంబర్ 29, 2022 గురువారం సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. ఒక తీర్మానంపై ఒకసారి ఓటు వేసిన సభ్యుడు తరువాత దానిని మార్చుకునేందుకు అనుమతించబడరు.
4. ఎజిఎం నోటీసు జారీ అయిన తరువాత ఇ-ఓటింగ్‌కు కటాఫ్ తేదీకి ముందు ఎవరైనా కంపెనీ షేర్లు కొనుగోలు చేసి కంపెనీ సభ్యులుగా మారితే లేదా నోటీసు జారీ అయిన తరువాత ఇామెయిల్ చిరునామాలను రిజిస్టర్ చేయించుకున్న వారు ఇ-ఓటింగ్‌కు సంబంధించిన సూచనలను అనుసరించటం ద్వారా తమ యూజర్ ఐడి, పాస్‌వర్డ్‌లను పొందవచ్చు.
5. ఎజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు ఎజిఎంకు హాజరు కావచ్చు. అయితే వారికి మరోసారి ఓటు వేసే అవకాశం వుండదు. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వోటు వేయకుండా సమావేశానికి హాజరైన సభ్యులకు సమావేశ స్థలిలో ఓటు వేసే హక్కు వుంటుంది.
6. ఇ-ఓటింగ్‌కు సంబంధించిన సందేహాలకు...
   ఎ. డిమాట్ రూపంలో షేర్లు కలిగిన నాన్ ఇండివిడ్యువల్ సభ్యులు, భౌతిక రూపంలో షేర్లు కలిగిన సభ్యులు కెఫిన్ టెక్నాలజీస్‌కు చెందిన రఫు వీదాను einward.ris@kfintech.com ద్వారా సంప్రదించవచ్చు. (యూనిట్: క్రెబ్స్ బయోకెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్)
   బి. ఎన్ఎస్‌డిఎల్ ద్వారా షేర్లు కలిగి వున్న ఇండివిడ్యువల్ సభ్యులు evoting@nsdl.co.in.కు మెయిల్ చేయటం ద్వారా ఎన్ఎస్‌డిఎల్‌ను సంప్రదించవచ్చు.
   సి. సిడిఎస్ఎల్ ద్వారా షేర్లు కలిగిన ఇండివిడ్యువల్ సభ్యులుhelpdesk.evoting@cdslindia.com.కు మెయిల్ చేయటం ద్వారా సిడిఎస్ఎల్‌ను సంప్రదించవచ్చు.
   డి. డిపాజిటరీ పార్టిసిపెంట్స్ కల్పించిన ఓటింగ్ సౌకర్యం ద్వారా ఓటు వేసే సభ్యులు తమ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌ను వారి హెల్ప్‌లైన్/ కాంటాక్ట్ నెంబర్‌ల ద్వారా సంప్రదించవచ్చు.

రిమోట్ ఇ-ఓటింగ్, ఎజిఎంలో జరిగే ఇ-ఓటింగ్ ప్రక్రియలను సరైన, పారదర్శకమైన పద్ధతిలో నిర్వహించేందుకు హైదరాబాద్‌లో ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీ మిస్ కార్తీక శర్మను కంపెనీ బోర్డాఫ్ డైరెక్టర్స్ నియమించింది.

ఫలితాలు:

30వ ఎజిఎం ముగిసిన 48 గంటల్లోగా తీర్మానాలపై జరిగిన ఓటింగ్ ఫలితాలు ప్రకటించబడతాయి. పరిశీలకుడి నివేదికతో పాటు ప్రకటించిన ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ www.krebsbiochem.com తోపాటు కెఫిన్ వెబ్‌సైట్ www.kfintech.comలో కూడా వుంచబడతాయి. దీనితోపాటు స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లకు కూడా తెలియచేయబడతాయి.

క్రెబ్స్ బయో కెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరపున
సం/-
పబిత్రకుమార్ కాళీపాద భట్టాచార్య
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:07131152)

స్థలం: విశాఖపట్నం
తేదీ: సెప్టెంబర్ 7, 2022

గమనిక: కంపెనీ వార్షిక సమావేశానికి హాజరయ్యే హక్కు కలిగిన సభ్యుడు తన తరపున సమావేశానికి హాజరై ఓటు వేసేందుకు ఒక ప్రతినిధిని నియమించుకోవచ్చు. ఆ ప్రతినిధి కంపెనీ సభ్యుడు కావల్సిన అవసరం లేదు. ప్రాతినిధ్య ఆదేశం పత్రాన్ని భర్తీ చేసి సంతకం చేసి ఎజిఎం జరగటానికి 48గంటలు ముందుగా కంపెనీ కార్పొరేట్ ఆఫీస్‌కు అందాల్సి వుంటుంది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

పాలసింగి ప్యాసింజర్ హాల్ట్ వద్ద టికెట్లు విక్రయించుటకు ప్యాసింజర్ హాల్ట్ ఏజెంట్ నియామకం

ప్రకటన నం. WCM/2/PH/PLSG/2022 తేది : 01.09.2022

నౌపాడ మరియు పరలఖెముండి బ్రాడ్ గేజ్ లైన్ మధ్య గల, నౌపాడ స్టేషన్ ద్వారా సర్వే చేయబడిన పాలసింగి ప్యాసింజర్ హాల్ట్ వద్ద కమిషన్ ఏజెంట్ నియామకానికి కాగోరు స్థానిక అభ్యర్థులు (ప్యాసింజర్ హాల్ట్ ఉన్నప్రదేశంలో శాశ్వత నివాసి అయిఉండాలి) నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కమిషన్ ఏజెంట్‌గా ఎంపిక లెటరు స్వీకరణ తేదీ నుండి సంతృప్తి కరమైన పని తీరు & రైల్వేలకు బకాయిలు సకాలంలో చెల్లించువిషయానికి లోబడి ప్రతి సారి 2&1/2 సంవత్సరాల వంతున రెండు విభాగాలలో ఐదు సంవత్సరాలకు తదుపరిగా పొడిగించుటతో ప్రాథమికంగా కాంట్రాక్ట్ కాలం 5 (ఐదు) సంవత్సరాలు ఉంటుంది.

హాల్ట్ కాంట్రాక్టర్‌కు చెల్లించే కమిషన్ దిగువ విధంగా ఉంటుంది:
వి